## 25న అరుణాచలగిరికి ప్రత్యేక బస్సు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 14 : తమిళనాడులోని అరుణాచలగిరికి కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు డీఎం వెంకటేశం తెలిపారు. బస్సు ఈ నెల 25న రాత్రి 8 గంటలకు హనుమకొండ బస్టాండ్ నుంచి బయలుదేరి 26న ఉదయం ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనం, మధ్యాహ్నం వెల్లూరులోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం రాత్రి అరుణాచలం చేరుకుంటుందన్నారు. అరుణాచలేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత 27న మధ్యాహ్నం అక్కడి నుంచి బయలుదేరి 28న జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నిధికి వెళ్తుందని, అక్కడ దర్శనానంతరం హనుమకొండకు చేరుకుంటుందన్నారు. ఈ టూర్ ధరను ఒక్కొక్కరికి రూ.4500గా సంస్థ నిర్ణయించిందన్నారు. సంస్థ అధికారిక వెబ్‌సైట్ tsrtconline.inలో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని బస్టాండ్‌తో పాటు సమీప ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చని, పూర్తి సమాచారం కోసం 99592 26047, 73828 55492 నంబర్లలో సంప్రదించాలని వరంగల్-1 డీఎం కోరారు.

## మేరు సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

న్యూశాయంపేట, నవంబర్ 14 : హనుమకొండ జిల్లా మేరు సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లాలోని 14 మండలాలు, పట్టణాల మేరు సంఘాలు కలిసి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అడ్‌హక్ కమిటీ కన్వీనర్, రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు తాళ్ల సంపత్‌కుమార్, జిల్లా ఎన్నికల అధికారి పెండ్యాల హరిప్రసాద్ తెలిపారు. అధ్యక్షుడిగా తాళ్ల దయానంద్, ప్రధాన కార్యదర్శిగా పోడిశెట్టి గణేశ్, కోశాధికారిగా కొట్టూరు భిక్షపతి, ఉపాధ్యక్షులుగా మాడిశెట్టి గోపి, రాపర్తి శ్రీనివాస్, గూడూరు సతీశ్‌కుమార్ ఎన్నికయ్యారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Teachers to Teach Primary Social and 1 to 7, English. Cont: KIWI PUBLIC SCHOOL, Kareemabad. Cell: 9849795066.
NTW-00

★Need an Accountant (1-2 years Experience) and Pharmacist (0-2years) for reputed Hospital in Hanamkonda. Cont: 7337222096.
NTW-00

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. ఫుడ్+వసతి: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

వెంటనే కావలెను

★హోమ్ కేర్ ప్రొడక్ట్ (Home Care Products) మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ యువకులు కావలెను. సంప్రదించండి సెల్: 8341679680.
NTW-315346

CHANGE OF NAME

★I, VINOD KUMAR REDDY ALLAM (Old Name), R/o. H.No. 1-1-218/A/1, Prashanth Nagar, Waddepally, Hanamkonda Mandal, Hanumakonda Dist.-506004, Hereby I declare that, I have changed My Name to ALLAM VINOD REDDY (New Name).
NTW-317

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


# కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి

- రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- ఢిల్లీ దొంగలను నమ్మితే అంధకారమే...
- పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- దామెర, ఆత్మకూరు మండలాల్లో ఎన్నికల ప్రచారం


దామెర : దుర్గంపేటలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

దామెర/ఆత్మకూరు, నవంబర్ 14 : వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్ సీఎం కేసీఆర్ పాలనలో పచ్చబడ్డ తెలంగాణను సర్వనాశనం చేసేందుకు కుట్రలు పన్నుతున్నదని, ప్రజలు గమనించి తిప్పికొట్టాలని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం దామెర మండలంలోని సీతారాంపురం, దుర్గంపేట, తక్కళ్లపహాడ్, ముస్త్యాలపల్లి, ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్, కొత్తగట్టు, మల్కపేటలో గ్రామాల్లో ఎన్నిల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి పంటలకు సాగునీరు అందించి రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చారన్నారు. ఢిల్లీ దొంగల పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌ను నమ్మితే తెలంగాణను అంధకారం చేస్తారని విమర్శించారు. అధికారం కోసం కాంగ్రెస్ అబద్ధపు ప్రచారం చేస్తున్నదని, ఆ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి కాళీప్రసాద్ ఏనాడూ పరకాల నియోజకవర్గ ప్రజలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మెండుగా ధాన్యం పండుతున్నదని, వచ్చే నెల నుంచి రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందిస్తామని పేర్కొన్నారు. పరకాలలో గులాబీ జెండా ఎగురవేస్తామని చెప్పారు. పెద్దాపురం పీఏసీఎస్ డైరెక్టర్ పొడాల మధు, నూకల రవీందర్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ యువకులకు రానున్న రోజుల్లో బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. మెగా టెక్స్‌టైల్ పార్కులో 11,500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే జీవితాలను ఆగం చేస్తారన్నారు. గ్రామాలు కూడా తెలియని నాయకులు టూరిస్టులుగా వచ్చి వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కాగితాల శంకర్, జడ్పీటీసీ కల్పన, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, సర్పంచ్‌లు తుత్తురు శ్రీనివాస్, యాద రాజేశ్వరి, వడ్డేపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ గండు రామకృష్ణ, జుగున్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చెల్పూరి చంద్రయ్య, పుచ్చకాయల నర్సింహారెడ్డి, ఆవాల రవీందర్, నూకల వీరేశం, దాడి రమేశ్, చిలివేరు రాజు, మైల చిన్నరాజు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దాడి మల్లయ్య, మాజీ ఎంపీటీసీ నేరెళ్ల కమలాకర్, సారా కిషన్, గోంగూర రాజ్‌కుమార్, సిద్దోజు వీరాచారి, తోట శ్రీనివాస్, బండారి వీరస్వామి, కిషన్, శాతరాసి కుమార్, బుర్రి చేరాలు, బెజ్జాల పెద్దన్న, తోట అఖిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ ఎనకతళ్ల రవీందర్, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, సర్పంచ్‌లు బీరం శ్రీలత-రామకృష్ణారెడ్డి, బొళ్ల నరేశ్, మాడిశెట్టి వేణుగోపాల్, ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జిన్నా రామకృష్ణారెడ్డి, నత్తి సుధాకర్, కాంతాల రవీందర్‌రెడ్డి, తేనేటి రాజారాం రెడ్డి, జనగాం సాంబయ్య, బొల్లెబోయిన రవియాదవ్, వంగాల భగవాన్‌రెడ్డి, వీర్ల వెంకటరమణ, పోరెడ్డి వనకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ ధ్వంసం చేసిన వ్యక్తి అరెస్టు

సుబేదారి, నవంబర్ 14 : హనుమకొండ పోలీసు స్టేషన్ పరిధిలో ఎన్నికల ప్రచార ఫ్లెక్సీని ధ్వంసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు. అమృత టాకీస్ జంక్షన్ వద్ద ఎన్నికల ప్రచార వాహనం ఫ్లెక్సీని మద్యం మత్తులో ధ్వంసం చేసిన ఎండీ ఫిరోజ్‌ను అరెస్టు చేశామని పేర్కొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 18 మందికి జరిమానా

సుబేదారి, నవంబర్ 14 : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 18 మందికి రూ.19,900 జరిమానా విధించినట్లు హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురికి రూ.2,600 జరిమానా విధించినట్లు చెప్పారు.

# దిగజారుడు ఆరోపణలు మానుకోవాలి

- ఓటమి భయంతోనే సీతక్క అవాకులు, చెవాకులు
- స్పిరిట్‌తో గుడుంబా తయారీ.. దొంగనోట్ల వ్యవహారం కాంగ్రెస్‌కే తెలుసు
- నేను ఎవరికీ బినామీ కాదు
- ములుగులో గెలిచేది బడే నాగజ్యోతే..
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పక్కన మాజీ ఎంపీ సీతారాంనాయక్

హనుమకొండ, నవంబర్ 14 : ములుగు ఎమ్మెల్యే సీతక్కపై ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఓటమి భయంతో సీతక్క బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, హరీశ్‌రావుపై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. మంగళవారం హనుమకొండలో పోచంపల్లి విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ సీతక్కను ఓడించాలని పగబట్టారని ఆరోపించడం శోచనీయమన్నారు. బడే నాగజ్యోతిని గెలిపించేందుకే తనను ములుగు ఇన్‌చార్జిగా నియమించారని చెప్పారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన సీతక్క ములుగుకు చేసింది ఏమీ లేదన్నారు. కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ నుంచి వందల కోట్లు తీసుకొచ్చి గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే రూ.80కోట్లు తీసుకొచ్చి ఎక్కడ దాచిపెట్టిందో ప్రజలకు తెలుసన్నారు. దొంగనోట్లు, స్పిరిట్ కలిపిన మద్యం పంచుతున్నారని తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం, డబ్బులు పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీకే అలవాటు అన్నారు. కాంగ్రెస్సే దొంగ సారా తయారు చేసి పంపిణీ చేస్తున్నదేమోనని అనుమానం కలుగుతున్నదని, అసత్య ఆరోపణలు చేసిన సీతక్క క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మద్యం, డబ్బుల పంపిణీ విషయంపై ఎన్నికల కమిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు సీతక్కపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌కౌంటర్‌లో తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద ఆడబిడ్డ నాగజ్యోతి ప్రతిష్టను దిగజార్చేలా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ములుగు ప్రాంతం అభివృద్ధి చెందిందని, ములుగును జిల్లా చేసి మెడికల్ కళాశాల, వంద పడకల దవాఖాన ఏర్పాటు చేశామన్నారు. ఏటూరునాగారాన్ని డివిజన్ చేయడంతో పాటు ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేశామని, మల్లంపల్లిని మండల కేంద్రంగా మార్చామని తెలిపారు. ఏపీ రేయాన్స్ ఫ్యాక్టరీ గురించి ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. ములుగు అభివృద్ధి విషయంలో సీఎం కేసీఆర్‌కు పలుమార్లు కృతజ్ఞతలు చెప్పడం గుర్తుకు లేదా? అని ప్రశ్నించారు. కరోనా పేరుమీద కరెన్సీ కట్టలు సంపాదించుకున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. కెమెరాల ముందు రీల్స్ చేస్తుందే.. తప్ప వెనుక ఏమీ చేయదని అంటున్నారని తెలిపారు. సీతక్క ములుగు ప్రజల విశ్వాసం కోల్పోయారన్నారు. తనను కేసీఆర్, కేటీఆర్‌కు బినామీ అని ఆరోపణలు చేస్తున్నదని, ములుగు చౌరస్తాలో తేల్చుకుందాం.. సీతక్క రావాలని డిమాండ్ చేశారు. తాను నార్కో అనాలసిస్ టెస్టుకు సిద్ధమని, సీతక్క సిద్ధమేనా? అని సవాల్ విసిరారు. సీతక్కపై సుమోటోగా కేసు నమోదు చేయాలన్నారు. మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులను తరిమికొట్టాలని సీతక్క పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. స్టార్ క్యాంపెయినర్‌గా రేపు ములుగుకు వస్తున్నానని, ఎవరు అడ్డుకుంటారో.. చూస్తానన్నారు. ఆదివాసీ బిడ్డగా ప్రజల మంచి కోసం చేసిన అభివృద్ధి పనులు చెప్పి ఓట్లు అడగాలి కానీ.. ఇలా తరిమికొట్టాలని పిలుపునివ్వడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, నాయకులు మల్క రమేశ్, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.